
**Swarna Andhra @ 2047** is a driving force for Andhra Pradesh, India and the World with...

- Thriving Telugus
- Progressive Community
- Valley of Innovation and
- Sustainability

# SWARNA ANDHRA @2047



**SRI NARA CHANDRABABU NAIDU**

Hon'ble Chief Minister of Andhra Pradesh

## LAUNCH DATE
**1st November 2024**



1 Global high-value Agri & Processing powerhouse



2 Industry-led and Skilling- focused Education



3 Logistics Hub for the East




4 Industrial and Renewables Epicenter



5 High-quality & Next-gen Services Hub



6 Premier Tourism Destination



7 City Agglomerations as growth centres



8 Tech-enabled and Affordable Healthcare



9 Safe, Dignified and Productive Living



10 Climate-first approach for development



11 Whole-of-Govt. and Digital governance



12 Efficient growth financing + Economic model

Scan here for providing your ideas/suggestions

**STAKE HOLDER CONSULTATION PERIOD** 21st September - 5th October 2024

"Your vision - our mission: Let's Transform Andhra Pradesh together"

http://swarnandhra.ap.gov.in/Suggestions

**PLANNING DEPARTMENT, GOVERNMENT OF ANDHRA PRADESH**

పలు రకాల వేదికల ద్వారా **స్వర్ణాంధ్ర@2047** పై అవగాహన కల్పించడం జరుగుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా గ్రామసభల ద్వారా, గౌరవ ముఖ్యమంత్రి వీడియో సందేశం ద్వారా, కరపత్రాల ద్వారా, పోస్టర్ల ద్వారా, క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ ద్వారా, ప్రతి ఇంటికీ సమాచారం చేరవేయడం ద్వారా, రాష్ట్ర పౌరులందరూ ఈ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములే కాబట్టి సరైన ప్రణాళిక ద్వారా మీకు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం కల్పించడానికి ప్రజలందరూ తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని అభ్యర్థిస్తున్నాం.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం QR-CODE స్కాన్ చేయడం ద్వారా 'స్వర్ణాంధ్ర@2047' పై మీ ఆలోచనలను/ సలహాలను కోరుతోంది.**

Scan me !

http://swarnandhra.ap.gov.in/Suggestions



# స్వర్ణాంధ్ర@2047



## ప్రజల దార్శనిక పత్రం

### నేపథ్యం మరియు ప్రకరణం

2047వ సంవత్సరంలో భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటోంది. ఆ సమయానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, జనసాంద్రతలో మార్పులు మరియు వాతావరణంలో మార్పులు అనేవి ప్రపంచ స్థూల ఆర్థిక మరియు సామాజిక చిత్రపటంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయి.

భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించాలనే లక్ష్యం పెట్టుకుంది. 2047 నాటికి **వికసిత్ భారత్@2047** కింద ప్రపంచ మూడు అగ్రగామి ఆర్థిక శక్తుల్లో ఒకటిగా ఎదగాలని కోరుకుంటోంది.

### ఆంధ్రప్రదేశ్ కు ఒక దార్శనిక పత్రం ఎందుకు అవసరం?

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక క్లిష్టమైన కూడలిలో నిలుచుంది. గత 5 సంవత్సరాలు అభివృద్ధి పథాన్ని కోల్పోయింది. ఇప్పుడు రాష్ట్రానికి పునర్నిర్మాణం, ప్రాధాన్యతలను పునరుద్ధరించడం చాలా అవసరం. ప్రస్తుతం మన ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమల్లా ప్రజలకు స్నేహపూర్వకమైన సుపరిపాలన పునరుద్ధరించడం. అది కేవలం ప్రజల సంక్షేమావసరాలు తీర్చడమే కాకుండా రాష్ట్ర వృద్ధి చక్ర గమనాన్ని సరైన గాడిలో పెట్టడానికి అవసరమైన నైపుణ్యాలను సముపార్జించేలా యువతను తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలందరూ కలసికట్టుగా పనిచేసి ఆరోగ్య మరియు ఆనందాంధ్రప్రదేశ్ సాధించేలా చేయడమే దీని ప్రధాన లక్ష్యం. స్వల్పకాలిక, మధ్య, దీర్ఘకాలిక ప్రాతిపదికన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఒక క్రమబద్ధమైన విధానం అవసరం. ఈ దార్శనికతా కసరత్తు 'ఈజ్ ఆఫ్ లివింగ్' పెంపొందిస్తూ, నిర్దేశిత లక్ష్యాన్ని నెరవేరుస్తుందని భావిస్తున్నారు.

2047 అనేది దీర్ఘ కాలికమైనది కావడం వల్ల, అప్పటికి ప్రజల ప్రాధాన్యతలు, అవసరాలు మారిపోయే అవకాశమున్నందున, రాష్ట్ర ప్రభుత్వం విస్తృత అభివృద్ధి అజెండాతో రాష్ట్ర– దార్శనిక ప్రణాళిక రూపొందించుకుని మండల, జిల్లా స్థాయిలో రాబోయే 5 సంవత్సరాలకు కార్యాచరణ ప్రణాళిక (2024–29)ను రూపొందించడానికి చొరవ తీసుకుంది. ఈ కసరత్తు అంతా కూడా అభివృద్ధి ప్రక్రియలో ప్రజలను క్రియాశీల భాగస్వాములుగా చేయడమొక్కటే కాకుండా, వాళ్లంతా కూడా ఈ ప్రయోజనం కొరకు పాటుపడేలా చేస్తుంది.

## స్వర్ణాంధ్ర@2047 - 2047 కోసం ఏపీ విజన్:

ఇది మంచి ప్రభుత్వం – ఇది ప్రజల ప్రభుత్వం. ఈ రాష్ట్ర పునర్నిర్మాణంలో మనమందరం తప్పనిసరిగా భాగస్వాములవ్వాల్సిందే. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి మార్గదర్శనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, 2047 విజన్ అభివృద్ధి కొరకు సమగ్ర కసరత్తు చేపట్టింది. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే దిశగా ఒక కీలకపాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ కంకణబద్ధమై ఉంది. రాష్ట్రానికున్న ప్రధాన బలాలు ఏమిటంటే: రాష్ట్రానికి ప్రత్యేకమైన భౌగోళిక స్వరూపం, అపారమైన సహజ వనరులు, పుష్కలమైన మానవ వనరులు, సుసంపన్నమైన సంస్కృతి మరియు కళలు, చివరి మైలు వరకు అభివృద్ధి ఫలాలు అందించగల వ్యవస్థ కలిగి ఉండటం.

స్వర్ణాంధ్ర@2047 దార్శనిక పత్రం అనేది ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధి, వాతావరణ సుస్థిరతలపైన దృష్టి సారిస్తూ 2047 నాటికి భారతదేశానికి ఒక పెద్ద వృద్ధి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ను రూపాంతరం చెందించడానికి కావాల్సిన కార్యాచరణ ప్రణాళికను నిర్దేశిస్తుంది. 1వ తేదీ నవంబరు 2024న ఈ విజన్@2047 పత్రాన్ని ఆవిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమ్యాలు భారతదేశ అభివృద్ధి ప్రాథమ్యాలతో అనుసంధానించుకుంటూ:

1. పేదరికరహిత రాష్ట్రం, సామాజిక సమగ్రాభివృద్ధి మరియు వాతావరణ సమతుల్యత సాధించడం
2. పటుత్వమైన, ఆరోగ్యకరమైన, నైపుణ్యాయుతమైన మరియు విశ్వవ్యాప్తంగా ఉద్యోగం చేయగలిన పౌరులతో ముందుకు సాగిపోయేలా జనాభా నిర్వహణ:



3. ఆర్థికరంగం - 15% వార్షికాభివృద్ధితో తలసరి జీడీపీ 43,000 డాలర్లకు మించుతుందనే అంచనాలతో 2047 నాటికల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల కనీస జీఎస్ డీపీ సాధించడం.
4. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, విద్యుత్తు వాహనాలు, బయోటెక్నాలజీ, అత్యాధునిక తయారీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వ్యవసాయం, పర్యాటకం మరియు వాతావరణ రంగాలపైన ధ్యాస పెట్టడం.

## వ్యూహాత్మక దృష్టి సారించాల్సిన రంగాలు

2047 విజన్ సాకారమవ్వాలంటే, వ్యూహాత్మక దృష్టి సారించాల్సిన కొన్ని రంగాలను ఇక్కడ గుర్తించడమైనది.



* విద్య మరియు నైపుణ్యం
* ఆరోగ్యం మరియు సామాజిక సంక్షేమం
* మౌలిక సదుపాయాలు మరియు కనెక్టివిటీ
* సుస్థిరత మరియు వాతావరణ సమతుల్యత
* ఆర్థికాభివృద్ధి
* అత్యాధునిక తయారీరంగం మరియు లాజిస్టిక్స్
* నాలెడ్జ్ ఎకానమీ
* పునరుత్పాదక ఇంధనం మరియు గ్రీన్ ఇన్నోవేషన్
* వ్యవసాయం, ఆహార శుద్ధి, మరియు ప్రకృతి వ్యవసాయం
* పర్యాటకం మరియు సంప్రదాయ వైద్యం

## ప్రజల అవగాహన మరియు భాగస్వామ్యం:

స్వర్ణాంధ్ర@2047 విజన్ అనేది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం సాధించాల్సినదాని గురించి రూపొందించబడిన ప్రతిష్ఠాత్మకమైన దార్శనిక పత్రం. ఇది సాకారం కావాలంటే ఇందులోని సమ్మిళితమైన భాగస్వాములందరూ– ప్రభుత్వంతో సహా, ప్రైవేటు రంగం, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి సమిష్టి కృషి అవసరం.